నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023

ADILABAD

పేజీలు : 8
PAGES



ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

ఆదిలాబాద్‌కు వ్యవసాయ, జేఎన్టీయూ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు ఇచ్చాం. కేంద్రంలోని బీజేపీకి నేను వంద లేఖలు రాసినా ఒక్క మెడికల్ కళాశాల ఇయ్యలేదు. ఇంకా.. నవోదయ ఇవ్వడంలోనూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నది.

*- ఆదిలాబాద్ సభలో సీఎం కేసీఆర్*

బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తాం. జనరల్ డిగ్రీ కళాశాలను కూడా వంద శాతం ఇస్తాం. ఇక్కడి ప్రాంత రైతులు కూరగాయలు సాగు చేస్తుంటారు. వీరికి మార్కెట్‌లో కోల్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. కుప్టి రిజర్వాయర్ కట్టాలని నిర్ణయించాం. అధికారంలోకి రాగానే మొదలు పెట్టి పూర్తి చేయిస్తాం.

*- బోథ్ సభలో సీఎం కేసీఆర్*





ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన జనం, నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

# కరెంటు కావాల్నా.. కాంగ్రెస్ కావాల్నా..

.. 2, 4-5, 8లో

## ప్రజలారా.. ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ విజ్ఞప్తి

"కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరంటు సాలం టున్నడు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నడు. రాహుల్‌గాంధీ ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్నడు.. రైతులు, సబ్బండ వర్గాల సంక్షేమానికి 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్‌ఎస్ సర్కారు కావాల్నా.. కరెంటును కాటగల్పుతా మంటున్న కాంగ్రెస్ కావాల్నా..' ప్రజలారా ఆలోచించాలి.. అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కోరారు. గురువారం ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'ల్లో పాల్గొని ప్రసంగించారు. బీఆర్‌ఎస్ పాలనలో మతవిద్వేషాలు, గొడవలు, కర్ఫ్యూలు లేవని.. బీజేపీ నాయకులు ఓట్ల కోసం చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లా ప్రగతి రామన్నతోనే సాధ్యమైందని, మంచి వ్యక్తని, ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే నాయకుడని కొనియాడారు. ఆదిలాబా ద్, బోథ్ బీఆర్‌ఎస్ అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

*- ఆదిలాబాద్, నవంబర్ 16(నమస్తే తెలంగాణ)*

- కాంగ్రెసోళ్లు రైతుబంధు కూడా వృథా అంటున్నరు..
- రామన్నతోనే ఆదిలాబాద్ గణనీయమైన అభివృద్ధి సాధించింది..
- సాత్నాల ప్రాజెక్టు ద్వారా 20 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది..
- ఐదు దశాబ్దాల పెన్‌గంగ ప్రాజెక్టు స్వప్నాన్ని సాకారం చేశాం..
- ఆదిలాబాద్‌కు వ్యవసాయ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు ఇచ్చాం..
- గిరిజనేతరులకూ పోడు పట్టాలిస్తాం..
- అధికారంలోకి రాగానే కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం.. కోల్డ్ స్టోరేజీ ప్లాంటు ఏర్పాటు చేస్తాం..
- ఆదిలాబాద్, బోథ్ 'ప్రజా ఆశీర్వాద సభ'ల్లో సీఎం కేసీఆర్

## గుండె నిండా.. గులాబీ జెండా

### చప్పట్లు, ఈలలతో హోరెత్తించిన యువత, ప్రజలు

## ఆదిలాబాద్ గులాబీవనం.. బోథ్ బ్రహ్మరథం

### ప్రజా ఆశీర్వాద సభలు బంపర్ హిట్

- వేలాదిగా తరలివచ్చిన శ్రేణులు, ప్రజలు
- కిక్కిరిసిన సభా ప్రాంగణాలు
- సీఎం ప్రసంగానికి జేజేలు
- ఆటాపాటలతో హోరెత్తించిన కళాకారులు
- బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపుపై ధీమా